భారత పారిశ్రామిక రంగం.. ప్రగతి!

ఆంగ్లేయులు భారత్‌కు రావడానికి ముందు పారిశ్రామి కాభివృద్ధిలో మన దేశం పశ్చిమ ఐరోపా దేశాలకన్నా ముందజలో ఉంది. బ్రిటిష్ వాళ్లు భారత పారిశ్రామిక పునాదిని విచ్ఛిన్నం చేశారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశ పారిశ్రామిక రంగం బాగా వెనుకబడి పోయింది. అయితే, స్వాతంత్ర్యానంతరం భారత పారిశ్రామిక రంగం రూపు రేఖలు అనూహ్యంగా మారిపోయాయి.

పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా.. పారిశ్రామికరం గాన్ని తీర్చిదిద్దే మార్గాలను అన్వేషించేందుకు 1947 డిసెంబరులో ప్రభుత్వం ఒక పారిశ్రామిక సదస్సును నిర్వహించింది. పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం 1948-49లో అనేక పన్ను మినహాయింపులని చ్చింది. 1948లో ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (IFCI) ఏర్పాటు చేసింది. 1948లో ప్రథమంగా పారిశ్రా మిక విధానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని ద్వారా దేశంలో మిశ్రమ ఆర్థికవ్యవస్థను రూపొందించాలని నిర్ణయించింది.

పారిశ్రామిక ఉత్పత్తి - సగటు వార్షిక వృద్ధి:

1951తర్వాత పారిశ్రామిక వృద్ధిరేటు ఒకే విధంగా లేదు. 1951 నుంచి 1965 వరకు.. 14 ఏళ్ల కాలంలో 8 శాతంగా నమోదైంది. తర్వాత కాలంలో పారిశ్రామిక రంగంలో ఒడిదుడుకులు ఏర్పడ్డాయి. 1976-77లో 9.5%, 1980-85లో 5.5%, 7వ ప్రణాళికా కాలంలో (1985-90) 8.5 శాతం, 1990-91లో 8.3 శాతం మేర పారిశ్రామిక వృద్ధి సాధించడం జరిగింది. సంస్కరణలు ప్రారంభమయ్యాక 9వ ప్రణా ళిక కాలంలో (1997-98 నుంచి 2001-02).. 5 శాతం వృద్ధి నమో దైంది. 2006-07లో 11.6 శాతం వృద్ధి సాధించడం విశేషం!

స్వదేశీ పరిశ్రమలకు రక్షణ:

సంస్కరణలు ప్రారంభించడానికి ముందు దశాబ్దంతో పోలిస్తే.. సంస్కరణలు ప్రారంభమైన తర్వాత దశాబ్దంలో పారిశ్రామిక వృద్ధి రేటు తక్కువగా ఉంది. 7వ ప్రణాళికతో పోల్చినపుడు 8వ ప్రణాళికలో (1992-1997).. పారిశ్రామికాభివృద్ధి తక్కువగా ఉంది. ఇందుకు కారణం సంస్కరణల ముందు కాలంలో.. విదేశీ పోటీని తట్టుకోవడా నికి స్వదేశీ పరిశ్రమలకు ప్రభుత్వం రక్షణ కల్పించింది. కొన్ని వస్తు వుల దిగుమతులపై ఆంక్షలు కూడా విధించింది. 9వ ప్రణాళికలో పారి శ్రామిక (1997- 2002) వృద్ధి లక్ష్యం 8.2 శాతంగా నిర్ణయించగా.. 5 శాతం మాత్రమే సాధించడం జరిగింది. 1980లతో పోల్చినపుడు 1990లలో మౌలిక, మూలధన వస్తురంగాల ప్రగతి క్షీణించింది.



మాధ్యమిక, వినియోగ వస్తురంగంలో మాత్రం సంస్కరణలు ముందు(1991) కాలం కన్నా.. సంస్కరణలు అమలుపరచిన తర్వాత కాలంలో మంచి ప్రగతి కనిపించింది.

పదో ప్రణాళిక:

సంస్కరణల యుగంలో దిగుమతుల సరళీకరణ.. దిగుమతులపై పన్నులు తగ్గించడం.. కొన్ని వస్తువుల దిగుమతులపై ఉన్న ఆంక్షలు తొలగించారు. దాంతో విదేశీ పోటీ ఎక్కువైంది. దేశంలో పారిశ్రామికా భివృద్ధి క్షీణించింది. 10వ ప్రణాళిక (2002-2007)లో మొదటి 2 ఏళ్ల పారిశ్రామికాభి వృద్ధి తక్కువగానే నమోదైంది. చివరి మూడేళ్లలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో వృద్ధి రేటు మెరుగైంది. 2006-07లో పారిశ్రామిక వృద్ధిరేటు 11.6 శాతంగా నమోదైంది. అదే సంవత్సరం మైనింగ్ రంగం 5.4 శాతం, తయారీ రంగం 12.5 శాతం, విద్యుత్ రంగం 7.2 శాతం వృద్ధి సాధించాయి.

సంస్కరణలు- వృద్ధిరేటు:

సంస్కరణల తర్వాత పారిశ్రామిక రంగం తన లక్షిత వృద్ధి సాధించ లేక పోయింది. అందుకు ప్రభుత్వరంగ పెట్టుబడులు తగ్గడం, రోడ్డు, విద్యుత్, రవాణా లాంటి మౌలిక సౌకర్యాల కొరత, పారిశ్రామికరం గంపై విద్యుత్ ఛార్జీలు అధికంగా ఉండటం కారణాలు!

పారిశ్రామిక పరపతి సంస్థలైన IDBI, IFCI లలో రికవరీ కాని రుణాలు పెరగడంతో పారిశ్రామిక రంగానికి లభించాల్సిన పరపతి తగ్గింది. సంస్కరణల ముందుకాలంలో మొత్తం ఎగుమతులలో తయారీ రంగ ఉత్పత్తుల వాటా 75 శాతం వరకు ఉండగా.. సంస్కర ణల అనంతరం కాలంలో వీటి వాటా 65 శాతానికి తగ్గింది. 2006-07లో మొత్తం ఎగుమతులలో తయారీ ఉత్పత్తుల వాటా 68.6 శాతం గా ఉంది. 1991 నుంచి 2006 వరకు వ్యవసాయరంగం సాధించిన సగటు వార్షిక వృద్ధి 2.3 శాతం మాత్రమే. వ్యవసాయరంగ వృద్ధి తక్కువగా ఉండటంతో ఈ రంగంపై ఆధారపడిన ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. దాంతో పారిశ్రామికరంగ వస్తువులకు డిమాండ్ కూడా క్షీణించింది . దాంతోపాటు పారిశ్రామిక రంగానికి అవసరమైన ముడి సరకుల సప్లయ్ కూడా తగ్గింది. దాంతో వ్యవసాయ ఆధారిత పరిశ్ర

గ్రూపు	1951-55	1985-90	1990-91	1997-98 నుంచి 2001-02	2006-07
1. మౌలిక వస్తువులు	4.7	7.4	3.8	4.1	10.3
2. మూలధన వస్తువులు	9.8	14.8	17.4	4.7	18.2
3. మాధ్యమిక వస్తువులు	7.8	6.4	6.1	5.8	12.0
4. వినియోగ వస్తువులు	4.8	7.3	10.4	5.5	10.0
ఎ. అనశ్వర	–	11.6	14.8	10.7	9.2
బి. నశ్వర	–	6.4	9.4	3.8	10.4
సాధారణ సూచీ	5.7	8.5	8.3	5.0	11.6

మలలోనూ వృద్ధి రేటు తగ్గింది.

ప్రణాళికా కాలంలో..!

జాతీయాదాయంలో (GDP at fact-or cost) పారిశ్రామిక రంగం వాటా 1950-51లో 13.3 శాతం నుంచి 1980-81లో 21.6 శాతానికి పెరిగింది. అది 2001-02లో 24.4 శాతానికి పెరిగి, 2006-07లో 19.6 శాతానికి తగ్గింది. విద్యుత్ ఉత్పాదన 1950-51లో 5.1 బిలియన్ కిలోవాట్లు. అది 2002-03లో 534.3 బిలియన్ కిలోవాట్లు. 2005-06లో 623 బిలియన్ కిలోవాట్లకు పెరిగింది. వస్త్రాల ఉత్పత్తి 1950-51లో 4215 మిలియన్ టన్నుల నుంచి 1970-71లో 7602 మిలియన్ టన్నులకు.. 2004-05లో 20,632 మిలియన్ టన్నులకు పెరిగింది. Finished steel ఉత్పత్తి 1950-51లో 1 మిలియన్ టన్ను నుంచి 44.5 మిలియన్ టన్నులకు చేరుకుంది. సిమెంట్ ఉత్పత్తి 1950-51లో 2.7 మిలియన్ టన్నులు కాగా... 2002-03లో అది 116.4మిలియన్ టన్నులకు.. 2005-06లో 148 మిలియన్ టన్నులకు పెరిగింది.

పరిశ్రమలు- పెట్టుబడులు:

ప్రణాళికా కాలంలో భారీ, మూలధన వస్తు పరిశ్రమలకు భారీగా పెట్టుబడులు కేటాయించారు. దాంతో ప్రస్తుతం పారిశ్రామికరంగం పటిష్టంగా ఉంది. సరళీకృత ఆర్థిక విధానాల నేపథ్యంలో.. వినియోగ వస్తువులకు సంబంధించి అనశ్వర వస్తు ఉత్పత్తి పెరిగింది. అనేక ఇంజినీరింగ్ వస్తువులు, ఇనుము, ఉక్కు, లోహ, లోహ ఆధారిత ఉత్పత్తులు ప్రస్తుతం దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. వీటి కోసం ఇతర దేశాలపై ఆధారపడటం గణనీయంగా తగ్గింది. 2006-07లో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో 156 సంస్థలు లాభాలు ఆర్జించాయి. 59 సంస్థలు నష్టాల బారిన పడ్డాయి. మొత్తమ్మీద 2006-07లో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు రూ.81,500 కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయి.

పారిశ్రామిక రంగం-సమీక్ష :

1980లలో మినహా మిగతా అన్ని కాలాలలోను పారిశ్రామిక రంగంలో లక్ష్యాలు, achievements కు మధ్య తేడా ఎక్కువగా ఉంది. దేశంలో పారిశ్రామికరంగ అభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలు కన్పిస్తున్నాయి. మొత్తం ఫ్యాక్టరీలలో 40.8 శాతం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడులలోనే కేంద్రీకృతమయ్యాయి. మొత్తం మూలధన పెట్టుబడిలో 44.2 శాతం ఈ రాష్ట్రాలలోనే ఉంది. పారిశ్రామిక సంస్థల ఉత్పత్తిలో ఈ రాష్ట్రాల వాటా 44.9%. 1991 సరళీకృత ఆర్థిక విధానాల నేపథ్యంలో.. విదేశీ పెట్టుబడులపై ఆంక్షలు తొలగించిన తర్వాత దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో ఎక్కువగా మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్‌లకే పరిమితమయ్యాయి. పారిశ్రామిక ఉత్పత్తికి అడ్డంకులను తొలగించడానికి ఆర్థిక సంస్కరణలు ప్రాధాన్యమిచ్చాయి. సంస్కరణల విజయవంతమవడం మౌలిక, మూలధన వస్తు రంగ ప్రగతిపై ఆధారపడి ఉంటుంది. సమీప భవిష్యత్తులో పారిశ్రామికరంగం ఎదుర్కొనున్న సవాళ్లలో ఇది ఒకటి!!